వాయిస్ ఆఫ్
# వందే భారత్
Voice of Vande Bharath
తెలుగు దినపత్రిక
TGTEL/25/A4812
సంపుటి : 01| సంచిక : 49 | పేజీలు : 04| వెల: రూ.3/-
తెలంగాణ
శనివారం | మే 30, 2026

## మోటర్లకు మీటర్లు పెడితే
# ఎన్నికల్లో పోటీ చేయను



- సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- రైతులకు ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పకుంటా.. బీఆర్ఎస్ సిద్ధమా?
- రైతుల ముసుగులో లబ్ధి పొందేందుకు కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొనకపోతే బీజేపీ ఎంపీల ఇళ్ల ముందు వడ్లు పోస్తాం
- మహేశ్ గౌడ్, నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి

**హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, లేదా వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టినా తాము భవిష్యత్తు ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో సరికొత్త రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా అన్నదాతల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని సీఎం వెల్లడించారు. దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోదీ ఎప్పుడూ చెప్పలేదని, అయినా బీఆర్ఎస్ తన రాజకీయ స్వార్థం కోసం పదేపదే ఈ అబద్ధాన్ని ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని వివరించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ధాన్యం కొనుగోలుపై ఒత్తిడి తేవాలని, లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని హెచ్చరించారు. (మిగతా వివరాలు 2వ పేజీలో..)

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు..


- మరమ్మత్తులపై ఎందుకీ తాత్సారం?
- మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**పెద్దపల్లి, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** రూ.లక్ష కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు ఏమాత్రం పనికిరాకుండా పడావు పడి ఉండటం అత్యంత విచారకరమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. శనివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో పర్యటించిన ఆయన.. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత దుస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు అత్యవసరంగా అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి కనీస చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన సాంకేతిక నివేదికను సమర్పించిందని గుర్తుచేశారు. అయినా సరే ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోకుండా తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరించడం వల్లే ఇటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతాంగం సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం బొత్తిగా నీరు లేకపోవడం అత్యంత ఆందోళనకరమైన విషయమని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. "రైతులకు సమయానికి సాగునీరు అందించడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రాథమిక బాధ్యత. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి. రానున్న సీజన్‌లో రైతులకు సాగునీరు అందించేలా నిపుణుల సూచనలతో అవసరమైన చర్యలు ప్రారంభించాలి." అని హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ అన్నారు.

## బంగారానికి తగ్గుతున్న డిమాండ్

### మరోమారు స్వల్పంగా తగ్గిన ధరలు



**ముంబయి, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** దేశంలో బంగారానికి డిమాండ్ భారీగా పడిపోయింది. పసిడి విక్రయాలు 70 శాతం తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,640 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,44,500 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,18,230 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. శనివారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ.600.. 22 క్యారెట్ల బంగారంపై రూ.550 .. 18 క్యారెట్ల బంగారంపై రూ.450 తగ్గింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,040 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,43,950 రూపాయల వద్ద.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,17,780 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

# మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ధ్వజం
- కాంగ్రెస్ పాలనలో నిలువునా మోసపోయిన తెలంగాణ రైతాంగం
- బీజేపీ నేతలు క్షేత్రస్థాయికి వెళ్లేవరకు నిద్రలేవని రాష్ట్ర ప్రభుత్వం
- చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది
- రాష్ట్రంలో కమీషన్లు, భూ దందాలపైనే మంత్రుల దృష్టి


2లో..

# దేశంలో నకిలీ నోట్ల చలామణి

- ఆర్బీఐ నివేదికలో షాకింగ్ నిజాలు
- బ్యాంకింగ్ వ్యవస్థలో 5.7 శాతం పెరిగిన నకిలీ కరెన్సీ

**ముంబయి, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** దేశంలో నకిలీ నోట్ల ముద్రణ, చలామణి అంతకంతకూ పెరిగిపోతూ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం గతంలో నోట్ల రద్దు చేసినప్పటికీ, కేటుగాళ్ల నకిలీ నోట్ల ముద్రణ మాత్రం ఆగడం లేదని స్పష్టమవుతోంది. దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలో నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 5.7 శాతం పెరిగిందని భారత రిజర్వ్ బ్యాంక్ తన తాజా వార్షిక నివేదికలో వెల్లడించింది. మార్కెట్‌లో చెలామణిలో ఉన్న నోట్లలో ప్రధానంగా ముఖ విలువ రూ.200, రూ.500 ఉన్న నోట్లే ఎక్కువగా నకిలీలు సృష్టిస్తున్నట్లు ఆర్బీఐ ఆందోళన వ్యక్తం చేసింది.


2లో..

## ఆర్బీఐ నివేదికలో షాకింగ్ నిజాలు

### బ్యాంకింగ్ వ్యవస్థలో 5.7 శాతం పెరిగిన నకిలీ కరెన్సీ

**ముంబయి, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** దేశంలో నకిలీ నోట్ల ముద్రణ, చలామణి అంతకంతకూ పెరిగిపోతూ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం గతంలో నోట్ల రద్దు చేసినప్పటికీ, కేటుగాళ్ల నకిలీ నోట్ల ముద్రణ మాత్రం ఆగడం లేదని స్పష్టమవుతోంది. దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలో నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 5.7 శాతం పెరిగిందని భారత రిజర్వ్ బ్యాంక్ తన తాజా వార్షిక నివేదికలో వెల్లడించింది. మార్కెట్‌లో చెలామణిలో ఉన్న నోట్లలో ప్రధానంగా ముఖ విలువ రూ.200, రూ.500 ఉన్న నోట్లే ఎక్కువగా నకిలీలు సృష్టిస్తున్నట్లు ఆర్బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నకిలీ నోట్ల సంఖ్య 2,17,396 గా ఉండగా, 2025-26 నాటికి ఆ సంఖ్య 2,29,746 కి పెరిగింది. ఈ నకిలీ కరెన్సీ బెడదను అరికట్టేందుకు ఆన్‌లైన్ లేదా డిజిటల్ (నగదు రహిత) లావాదేవీల ప్రవాహం మరింత పెరగాలని నిపుణులు సూచిస్తున్నారు. మార్కెట్లో అత్యంత కీలకమైన రూ.500 ముఖ విలువ గల నకిలీ నోట్ల చలామణి భారీగా పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇవి ఏకంగా 20.5 శాతం పెరగడం గమనార్హం. గతంలో 1,17,722 నకిలీ ఐదువందల నోట్లను గుర్తించగా, తాజా నివేదిక ప్రకారం ఆ సంఖ్య 1,41,907కి చేరింది. అలాగే రూ.20 ముఖ విలువ గల నకిలీ నోట్లు కూడా 47.4 శాతం పెరిగాయి. అయితే రూ.2వేల నోట్లను చలామణి నుండి పూర్తిగా ఉపసంహరించుకోవడంతో వాటి నకిలీల సంఖ్య 3,508 నుండి 824కి పడిపోయింది. మొత్తం పట్టుబడిన నకిలీ నోట్లలో ఆర్బీఐ కేవలం 2.4 శాతం (5,412 నోట్లు) మాత్రమే కనుగొనగా, దేశంలోని ఇతర ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లోనే అత్యధికంగా 97.6 శాతం (2,24,334 నోట్లు) గుర్తించినట్లు నివేదిక పేర్కొంది. అయితే ఈ లెక్కలన్నీ కేవలం బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చి దొరికిపోయినవి మాత్రమేనని, పోలీసులు, ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వివిధ సోదాల్లో నేరుగా స్వాధీనం చేసుకున్న నకిలీ కరెన్సీ లెక్కలను ఇందులో ఇంకా కలపలేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. మరోవైపు, మార్కెట్లో చిరిగిపోయిన, పాడైపోయిన పాత నోట్లను వ్యవస్థ నుండి తొలగించే ప్రక్రియ కూడా బాగా మందగించింది. 2024-25లో 2.38 లక్షల పాడైపోయిన నోట్లను నిర్వీర్యం చేయగా, 2025-26లో ఆ సంఖ్య 1.72 లక్షల నోట్లకు పడిపోయిందని రిజర్వ్ బ్యాంక్ తన వార్షిక నివేదికలో వెల్లడించింది.

## మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయను

- సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- రైతులకు ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. బీఆర్ఎస్ సిద్ధమా?
- రైతుల ముసుగులో లబ్ధి పొందేందుకు కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొనకపోతే బీజేపీ ఎంపీల ఇళ్ల ముందు వడ్లు పోస్తాం
- మహేశ్ గౌడ్, నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి



**హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, లేదా వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టినా తాము భవిష్యత్తు ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో సరికొత్త రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా అన్నదాతల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని సీఎం వెల్లడించారు. దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోదీ ఎప్పుడూ చెప్పలేదని, అయినా బీఆర్ఎస్ తన రాజకీయ స్వార్థం కోసం పదేపదే ఈ అబద్ధాన్ని ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని వివరించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ధాన్యం కొనుగోలుపై ఒత్తిడి తేవాలని, లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని హెచ్చరించారు.

### హరీశ్ రావు భవిష్యత్తు ఆయన చేతుల్లో లేదు

బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలి. గతంలోనూ ఆయన వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఢిల్లీకి ఎందుకు వెళ్లారు?" అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసిపోతాయనడంలో ఎలాంటి అనుమానం లేదన్నారు. ఇంటర్ బోర్డు వివాదంలో ఉన్న గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని, ఇప్పుడు ఆ సంస్థ పేరు మార్చుకుందని ఆరోపించారు. మేము ఏడాదికి రూ. 70 వేల కోట్లు అప్పు తెస్తూ, రూ. 95 వేల కోట్ల పాత అప్పులను తీరుస్తున్నాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోనే అప్పులు తీసుకుంటున్నాం. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం, భవిష్యత్తులోనూ గెలుస్తాం. నేను 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. తుమ్మిడిహట్టి, ప్రాణహిత ప్రాజెక్టుపై చర్చలకు ప్రయత్నిస్తున్నా మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు.

### వివాదాలతో రాజకీయం చేయను

ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా కేవలం అభివృద్ధి పైనే ఉందని సీఎం స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టింది తామేనని గుర్తు చేస్తూ.. వివాదాలు, సెంటిమెంట్లతో రాజకీయం చేసే ఉద్దేశం తమకు లేదని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు.

## మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ధ్వజం
- కాంగ్రెస్ పాలనలో నిలువునా మోసపోయిన తెలంగాణ రైతాంగం
- బీజేపీ నేతలు క్షేత్రస్థాయికి వెళ్లేవరకు నిద్రలేవని రాష్ట్ర ప్రభుత్వం
- చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది
- రాష్ట్రంలో కమీషన్లు, భూ దందాలపైనే మంత్రుల దృష్టి

**హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, తెలంగాణ రైతాంగం పట్ల ప్రస్తుత ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో చిక్కుకుని రైతులు విలవిల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### బీజేపీ ఒత్తిడితోనే ప్రభుత్వం మేల్కొంది

రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనం వల్లే అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగక రైతులు రోడ్లపై అలమటిస్తుంటే, రాష్ట్ర మంత్రులు మాత్రం ఏసీ రూముల్లో గడిపారని ఆరోపించారు. బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వయంగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతుల పక్షాన నిలబడే వరకు ఈ ప్రభుత్వానికి కంటిమీద కునుకు రాలేదని, ఆ తర్వాతే యంత్రాంగం కదిలిందని గుర్తుచేశారు.

### కమిషన్లు, భూ దందాలపైనే మంత్రుల శ్రద్ధ

ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాల కంటే కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీదే ఎక్కువ శ్రద్ధ ఉందని కిషన్ రెడ్డి ఆరోపించారు. "ఏ మంత్రి ఎంత కమీషన్ తీసుకున్నారు? నేనెంత తీసుకోవాలి?" అనే చర్చలే ప్రభుత్వ పెద్దల మధ్య సాగుతున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం కొనుగోళ్లలో ఇలాంటి సమస్యలు ఎందుకు లేవని ఆయన ప్రశ్నించారు. ఆరు నెలల ముందే గన్నీ బ్యాగులు సేకరించి పెట్టుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విఫలమైందని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వ విధానం ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. కేంద్రం నేరుగా రైతుల నుంచి కొనదు, రాష్ట్రాల ద్వారానే సేకరిస్తుంది. గతంలో ధాన్యం సేకరణ గడువును కేంద్రం 9 సార్లు పొడిగించినా, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌ను ఎప్పుడూ పూర్తి చేయలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైస్ మిల్లర్లతో కుమ్మక్కైంది. కేంద్రంతో



52.24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సరఫరాకు ఒప్పందం జరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చింది. ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎక్కువ ధరకు అమ్ముకుంటూ, ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు తెచ్చిన నాసిరకం బియ్యాన్ని ఇక్కడి పేదలకు రేషన్ ద్వారా అందిస్తూ మోసం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరగడం వల్ల గోదాములు నిండిపోయాయని, అయినా ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ నుంచే కేంద్రం ఎక్కువ ధాన్యాన్ని తీసుకుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిదానికీ కేంద్రాన్ని విమర్శించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. ప్రధాని మోదీ పదేపదే ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని చెబుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి అవగాహన కల్పించడం లేదని, విదేశీ ఎగుమతులకు అవసరమైన నాణ్యతా ప్రమాణాల విషయంలో రైతులను గాలికి వదిలేసిందని విమర్శించారు. రైతులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు బుద్ధి చెబుతారని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

### 11 మంది పేకాట రాముళ్ల అరెస్ట్



**హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** హనుమకొండ హంటర్ రోడ్డులోని ఓ నివాస సముదాయంలో రహస్యంగా సాగుతున్న పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో 11 మంది జూదరులను అదుపులోకి తీసుకోగా, వారి నుంచి భారీగా నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని హంటర్ రోడ్డులో గల 'లోటస్ రెసిడెన్సీ'లో కొంతమంది వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీనిపై తక్షణమే స్పందించిన టాస్క్ ఫోర్స్ బృందం సదరు రెసిడెన్సీపై అకస్మాత్తుగా దాడి చేసింది. ఈ దాడిలో పేకాట ఆడుతూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగదు రూ.31,440, మొబైల్ ఫోన్లు 11, కార్లు 02, ద్విచక్ర వాహనాలు 03, ప్లేయింగ్ కార్డ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. దాడి అనంతరం పట్టుబడిన నిందితులతో పాటు, స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు, ఇతర సామాగ్రిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సుబేదారి పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. అరెస్టైన వారిలో మాడిశెట్టి సచిన్, ఎండీ ముజిది అలీ, కొంపల్లి ప్రేమ్‌రాజ్, పైసా బాలరాజు, రెల్ల సాంబ రాజు, బొమ్మగాని మనోజు దత్, మోరపల్లి రఘుపతి రెడ్డి, కొండపల్లి రాజు, నాయిని వెంకటేష్, చట్ల సునీల్, కొంతం మహేష్ ఉన్నారు. సమాచారం అందిన వెంటనే చాకచక్యంగా వ్యవహరించి పేకాట ముఠాను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు పెండ్యాల దేవేందర్, బండారి రాజు, ఎస్సైలు ఓ.భానుప్రకాష్, బి.ఉప్పలయ్యలతో పాటు సిబ్బందిని టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఏ.మధుసూదన్ ప్రత్యేకంగా అభినందించారు.

3

వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్

VOICE OF
VANDE BHARATH

శనివారం, మే 30, 2026

# సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సందర్శన

- కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆకస్మిక తనిఖీ
- రోగులతో కలెక్టర్ ముఖాముఖి సంభాషణ
- వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి



**సిరిసిల్ల, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఐఎంయూ , ఐసీయూ, ఎస్ఎన్సీయూ, మెటర్నిటీ వార్డులను ఆమె క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. బెడ్ల వద్దకు వెళ్లి రోగులు, వారి కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రికి నిత్యం వస్తున్న బాహ్య రోగుల సంఖ్య, అందుబాటులో ఉన్న మందుల నిల్వలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ విధులకు సమయానుసారంగా హాజరవుతూ రోగులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుత ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ బారిన పడకుండా ప్రజలకు తగిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించాలని సూచించారు. వార్డుల పరిశీలనలో భాగంగా చిన్నారులతో ఉన్న బాలింతలు, మహిళలతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రికి ఎప్పుడు వచ్చారు? వైద్యులు రెగ్యులర్‌గా వస్తున్నారా? పాప ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే అంశాలపై మహిళలతో మాట్లాడి వైద్య సేవల తీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఐఎంయూ వార్డులో చికిత్స పొందుతున్న ఒక బాలుడు, బాలికతో కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆత్మీయంగా ముచ్చటించారు. వారి అనారోగ్య సమస్యను అడిగి తెలుసుకున్న అనంతరం, వారు ఎక్కడ, ఏ తరగతి వరకు చదువుకున్నారనే వివరాలు సేకరించారు. ఈ క్రమంలో వారికి ఉన్నత విద్య, స్వయం ఉపాధిపై కలెక్టర్ ప్రత్యేక అవగాహన కల్పించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని 'అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్' ఐటీఐలలో అద్భుతమైన స్వయం ఉపాధి కోర్సులు అందుబాటులో ఉన్నాయని వారికి వివరించారు. ఈ కోర్సుల్లో ఉచితంగా నాణ్యమైన విద్యతో పాటు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పూర్తిగా కోలుకున్నాక పూర్తి వివరాలతో వెళ్లి అక్కడ చేరాలని సూచించారు. అలాగే చిన్నారులు నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలని కలెక్టర్ ఉద్బోధించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రముఖ వైద్యులు సంతోష్, సుమన్ మోహన్ రావు, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అధికారుల ఉద్యోగ విరమణ వేడుక



**మామునూరు, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** వరంగల్ మామునూరు నాలుగో బెటాలియన్‌లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన అసిస్టెంట్ కమాండెంట్ మూర్తుజా రెహమాన్, ఏఆర్ఎస్ఐ ఎన్. రాంచందర్‌ల పదవీ విరమణ మహోత్సవం శనివారం బెటాలియన్ ఆవరణలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులను ఆయన శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. అసిస్టెంట్ కమాండెంట్ మూర్తుజా రెహమాన్ ఆర్ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరి, తన ప్రతిభతో అంచెలంచెలుగా ఎదుగుతూ అసిస్టెంట్ కమాండెంట్ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. తన సుదీర్ఘ సర్వీస్‌లో ఇంటెలిజెన్స్, ఆక్టోపస్ విభాగాలతో పాటు 1, 8, 17 మరియు 4వ బెటాలియన్లలో సమర్థవంతంగా సేవలు అందించారని గుర్తుచేశారు. అలాగే ఎన్. రాంచందర్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని తెలిపారు. ఇద్దరు అధికారులు తమ సుదీర్ఘమైన సర్వీస్‌లో ఎలాంటి రిమార్క్స్ లేకుండా అత్యంత నిబద్ధతతో పనిచేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సంతోషంగా శేష జీవితాన్ని గడపాలని కమాండెంట్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సిసిఎస్ నగదు మొత్తానికి సంబంధించిన చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ వేడుకలో అసిస్టెంట్ కమాండెంట్లు వీరన్న, రాజేందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కార్తీక్, సర్వర్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, కృష్ణ, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొని వీడ్కోలు పలికారు.

# అమ్మ మాట –అంగన్వాడీ బాట



**అచ్చంపేట, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** పట్టణంలోని జూబ్లీ నగర్ కాలనీలో అమ్మ మాట–అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రజపాలనలో భాగంగా నేడు అంగన్వాడీ 3వ కేంద్ర పరిధిలోని జూబ్లీ నగర్ ప్రధాన కూడలిలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ సువర్ణ హాజరై చిన్నారులను, తల్లిదండ్రులను ఉద్దేశించి వారు మాట్లాడారు. అనంతరం విద్యారంగా సర్టిఫికెట్ మరియు చిన్నారుల అసెస్మెంట్, చిన్నారులకు రెండు జతల డ్రస్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు హైమావతి, సంధ్య, షాహేద, సంతోషి, భారతి, సుగుణ, చంద్రకళ, రమ, హలీమా, తిరుమల, విజయ, మేఘమాల, జయ, లక్ష్మి జిలేఖ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ



**అచ్చంపేట, వాయిస్ ఆఫ్ వందే భారత్:** రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డకు మేలు చేకూర్చాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రతి మహిళా ఇందిరమ్మ చీరను ధరించాలన్నది ప్రభుత్వ సంకల్పమని, ఈ మేరకు అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల ప్రకారం అచ్చంపేట పట్టణంలోని 12వ వార్డులో అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే ఈ చీరల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగుతోందని నాయకులు వివరించారు. ముఖ్యమంత్రి ఆలోచనలు, ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా వార్డులోని ప్రతి అర్హులైన మహిళకూ ఈ చీరలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ పథకం పట్ల స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చీరల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు షమీం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల, సమీనా, వార్డు అధ్యక్షులు మబ్బుల్, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, ఆరిఫ్, శేఖర్, రాజు, నరేష్, శ్రీను, మహేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అచ్చంపేట, వాయిస్ ఆఫ్ వందే భారత్:** అచ్చంపేట పట్టణంలో శ్యామ్స్ ఫంక్షన్ హాల్ సమీపంలో శనివారం మధ్యాహ్నం ఒక వ్యక్తి అనుమానస్పదగా పడి ఉన్న విషయాన్ని ఎస్సై సద్దాం హుస్సేన్ కు సమాచారం రాగా వెంటనే అక్కడికి వెళ్లి అతని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే అతను మరణించినట్లు నిర్ధారణ చేశారు. ఎవరికైనా ఇతని వివరాలు తెలిస్తే ఈ క్రింది నెంబర్ లకు 8712657732, 8712657731 సమాచారం ఇవ్వాలని ఎస్సై సద్దాం హుస్సేన్ తెలిపారు.

# తల్లి, శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్
- "అమ్మ మాట – అంగన్వాడి బాట" ఆకస్మిక తనిఖీ
- పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలి



**వంగూరు, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** రాష్ట్ర ప్రభుత్వం తల్లి, శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి, క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, మరియు లబ్ధిదారుల నమోదు వివరాలను కలెక్టర్ అడిగి



తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అమలవుతున్న వివిధ కార్యక్రమాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, వారికి అవసరమైన వైద్య సేవలు, పోషకాహారం అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న ప్రభుత్వ సేవలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా సిబ్బంది బాధ్యతగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా కలెక్టర్ కేంద్రంలోని రికార్డులు, హాజరు పట్టికలు, గుడ్లు, పోషకాహార నిల్వలు మరియు పంపిణీ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లి, శిశు ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. చిన్నారుల ఎదుగుదల, బరువు, ఎత్తు వంటి వివరాలను క్రమం తప్పకుండా రికార్డుల్లో నమోదు చేయాలి. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను ప్రత్యేకంగా గుర్తించి, వారికి అదనపు పోషకాహారం అందించాలి. గర్భిణీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ వైద్యుల సూచనలు పాటించాలి. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF VANDE BHARATH
శనివారం, మే 30, 2026

# మహిళల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ



**అచ్చంపేట, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** రాష్ట్రంలో మహిళల సమగ్ర సంక్షేమం, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు సాయి నగర్ కాలనీలో "ఇందిరా మహిళా శక్తి" పథకం కింద అర్హులైన మహిళలకు ఆయన చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగమే ఈ చీరల పంపిణీ కార్యక్రమమని వివరించారు. మహిళల సామాజిక, ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం ఇప్పటికే అనేక అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మాజీ వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు, ప్రముఖ నాయకులు గోపాల్ రెడ్డి, కటకం రఘురాం, మరియు మాజీ ఎంపీపీ రామనాథం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మదాసు రాజు, సుంకరి లింగం, సుంకరి మహేష్‌లతో పాటు స్థానిక నేతలు, సాయి నగర్ కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్
- ఉప్పునుంతల మండలంలో కలెక్టర్ ఆకస్మిక క్షేత్రస్థాయి పరిశీలన
- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతకు మొగ్గు
- జూన్ 1 నాటికి మొదటి విడత జనగణన పూర్తి కావాలి



**ఉప్పునుంతల, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. శనివారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి, వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ముందుగా మామిళ్ళపల్లి గ్రామంలోని చెరువు కట్టపై కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల నాణ్యత, కూలీల హాజరు, వేతనాల చెల్లింపులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించేలా పనులు నిర్వహించాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అర్హులైన కుటుంబాలకు అందించాలని, నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులను స్పష్టం చేశారు. గ్రామంలో కొనసాగుతున్న జనాభా గణన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనలో జనాభా గణాంకాలు కీలకమని, ప్రతి కుటుంబం వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. జూన్ 1వ తేదీ నాటికి జిల్లాలో మొదటి విడత జనగణన ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం, చెల్లింపుల విధానంపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు, నిల్వ ఏర్పాట్లు, రికార్డులను పరిశీలించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేందుకు తగినన్ని లారీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అంతకుముందు మామిళ్ళపల్లి గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చారిత్రక ప్రాధాన్యతను అర్చకులను అడిగి తెలుసుకుని, ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు.

ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేత పిడుగు భాగ్య గట్టయ్య

**జమ్మికుంట, వాయిస్ ఆఫ్ వందే భారత్:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలో ఘనంగా జరిగాయి. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పిడుగు భాగ్య గట్టయ్య ఆధ్వర్యంలో మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, స్థానిక ప్రజలకు, వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పిడుగు భాగ్య గట్టయ్య మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న అంకితభావం గల నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని కొనియాడారు. ఆయన రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అపర భద్రాద్రిగా పేరుగాంచిన ప్రసిద్ధ



పుణ్యక్షేత్రం ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృపాకటాక్షాలు, ఆశీస్సులు మంత్రి శ్రీధర్ బాబుకు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆమె ప్రత్యేకంగా ప్రార్థించారు. మంత్రి కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. మంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా 8వ వార్డులో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, వార్డు ప్రజలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ వేడుకల్లో పాల్గొని మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేములవాడలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**వేములవాడ, వాయిస్ ఆఫ్ వందే భారత్:** తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక (ఐటీ), పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ముందుగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ వివిధ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని తిప్పాపురం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో కాంగ్రెస్ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే గొప్ప నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని కొనియాడారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలతో శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఆయన రాష్ట్ర ప్రజలకు మరిన్ని ఉన్నతమైన సేవలు అందించేలా, మరింత ఉన్నత స్థానాలకు ఎదిగేలా ఆ రాజన్న ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుడిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రియతమ నాయకుడి పుట్టినరోజు సందర్భంగా వేములవాడలో కాంగ్రెస్ శ్రేణులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు



**ఆత్మకూరు, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** సమాజంలో ప్రతి ఒక్కరూ పౌర హక్కులను గౌరవించాలని, వాటికి ఎలాంటి భంగం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆత్మకూర్ తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తహసిల్దార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎస్సై తిరుపతి, ఉపసర్పంచ్ భాషబోయిన పైడి, జీపీఓ మౌనిక, గ్రామ కార్యదర్శి శ్వేత, జూనియర్ అసిస్టెంట్ సతీష్, వార్డు సభ్యుడు తనుగుల సందీప్, పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.